మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూలో నిల్చున్న ప్రజలు

పోలింగ్ తీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

మొదటి విడత పోలింగ్ ప్రశాంతం

- మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 83.04 శాతం
- మొత్తం 1,55,544 ఓట్లలో పోలైన ఓట్లు 129165

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్11,ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 83.04 శాతం నమోదు అయింది. గండీడ్,నవాబ్ పేట,మహమ్మదాబాద్,రాజా పూర్,మహబూబ్ నగర్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,55,544 ఓట్లు ఉండగా 129165 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 83.04 శాతం పోలింగ్ నమోదు అయింది.

మండలాలవారీగా ఓటర్లు.. పోలింగ్ శాతం: మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 33918 మంది ఉండగా 29407 మంది ఓటు హక్కు వినియో గించుకున్నారు. 86.70 శాతం నమోదు అయింది. గండీడ్ మండలంలో మొత్తం ఓటర్లు 31295 మంది ఉండగా, 24217 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.38 శాతం నమోదు అయింది. నవాబ్‌పేట మండలంలో మొత్తం ఓటర్లు 38535 మంది ఉండగా 33,544 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.05. శాతం నమోదు అయింది. రాజాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 20925మంది ఉండగా 18,824 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.96 శాతం నమోదు అయింది. ముహమ్మదాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 30871 మంది ఉండగా, 23173 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 75.06 శాతం నమోదు అయింది.

- ప్రశాంతంగా ముగిసిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు
- వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ 5 మండలాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డి సునీత, సాధారణ ఎన్నికల పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్‌తో కలిసి పర్యవేక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సకాలంలో ఎన్నికలు పూర్తి కాగా ఘనపూర్ గ్రామ పంచాయతీలో మధ్యాహ్నం 1.00గంటవరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లందరికీ ఓటింగ్ పూర్తి చేయించారు. మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. తొలివిడతలో పోలింగ్ జరిగిన ఘనపూర్, పెద్దమందడి, గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల ఐదు మండలాల్లో మొత్తం కలిపి 1,03,225 ఓట్లు పోల్ కాగా, 84.9% ఓటింగ్ నమోదయింది. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

నారాయణపేట జిల్లాలో తొలి విడత 84.58 శాతం పోలింగ్

నారాయణపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తొలి విడత ఎన్నికల పోలింగ్ 84.58శాతం నమోదు అయింది. గుండు మల్, కోస్గి, కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో గురువారం ఉద యం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు శాంతి యుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండ లాల్లో మొత్తం 66,689 మందిఓటర్లు ఉండగా, 56,403 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 34,146 మందిమహిళా ఓటర్లలో 27,837 మంది, 32,540 మంది పురుష ఓటర్లలో 28,566 మంది ఓటు వేశారు.ఓటింగ్ శాతంలో కోస్గిమండలం అత్యధికంగా 86.7 శాతం, గుండుమల్ మండలం అత్యల్పంగా 83.06 శాతం నమోదైంది.

మండలాల వారీగా పోలింగ్ వివరాలు: గుండుమల్ మండలం.. మొత్తం ఓటర్లు 15,534ఓటు వేసిన వారు 12,903, పోలింగ్ శాతం: 83.06, కోస్గి మండలం: మొత్తం ఓటర్లు 16,805ఓటు వేసినవారు 14,570,పోలింగ్‌శాతం: 86.7,కొత్తపల్లి మండలం: మొత్తం ఓటర్లు 12,753 ఓటు వేసిన వారు 10,466, పోలింగ్ శాతం:83.17 మద్దూరుమండలం: మొత్తం ఓటర్లు 21,597 ఓటు వేసిన వారు 16,552, మొత్తం నాలుగు మండలాలు కలిపి తొలి విడతలో 84.58 శాతం పోలింగ్ నమోదైంది.

కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లో పర్యటన

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

గండీడ, మహ్మదాబాద్, డిసెంబర్ 11,ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం మహమ్మదా బాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,గండీడ్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలకౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియలో పాటించవలసిన నిబంధనలు, జాగ్రత్తలు, భద్రతా చర్యలపై అక్కడే విధుల్లోఉన్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసిన తర్వాత అసలైన బాధ్యత కౌంటింగ్ దశలో ప్రారంభమవుతుందని, కౌంటింగ్ ప్రక్రియలోజరిగే ప్రతిచర్య ఎన్నికల పారదర్శకతను ప్రతిబింబిస్తుం దన్నారు ఒక్క చిన్న పొరపాటు తుది ఫలితంపై ప్రభా వం చూపే అవకాశంఉన్నందున అత్యంత జాగ్రత్త అవసరమన్నారు.అందువల్ల ప్రతిటేబుల్ వద్ద సిబ్బందిశ్రద్ధగా విధులు నిర్వర్తిస్తూతన్ని ఫారమ్‌లు, నమోదు పత్రాలు పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే రౌండ్ ఫలితా లను ప్రకటించాలని చెప్పారు.ఫలితాలు పూర్తయిన తర్వాతే ఫామ్ 29 ను గెలిచిన అభ్యర్థికి సర్పంచ్ గా ఇవ్వాలని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి

బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేసి పల్లెలను ఆగం చేయొద్దు: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

-వివరాలు3లో..

జడ్చర్ల ఎమ్మెల్యేకు ఝలక్

- రంగారెడ్డి గూడ సర్పంచ్‌గా బిజెపి అభ్యర్థి రేవతి గెలుపు
- సంబురాలు చేసుకున్న పార్టీ నాయకులు

సంబురాలు చేసుకుంటున్న బిజెపి శ్రేణులు

సర్పంచ్‌గా రేవతి

జడ్చర్ల, రాజాపూర్, డిసెంబర్ 11 ప్రభాతవార్త: జడ్చర్ల ఎమ్మెల్యే సొంత గ్రామం రంగారెడ్డి గూడలో ఎదురుదెబ్బ తగిలింది. గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయ కేతనం ఎగురవేశారు. సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి అంజలికి 459 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి రేవతికి 490ఓట్లు సాధించి 31ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొదట బిజెపి అభ్యర్థికి ఆరు ఓట్ల మెజార్టీ రాగా కాంగ్రెస్ అభ్యర్థులు రీకౌంటింగ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రీకౌంటింగ్‌లో 30 కోట్ల మెజార్టీ రావడంతో కంగుతిన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే సొంత గ్రామం రంగారెడ్డి గూడలో బిజెపి అభ్యర్థి గెలుపొందడంపై పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, జిల్లా నాయకులు నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి తదితరులు గ్రామానికి చేరుకొని పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు.

రెండవ విడత సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా చేపట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేంద్ర బోయి
- రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పి.ఓ లకు శిక్షణ

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 11, ప్రభాతవార్త: జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణలో పాల్గొన్న ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పి.ఓ.లకు దిశా నిర్దేశం చేశారు. రెండవ విడతలో హన్వాడ, దేవరకద్ర, కోయిలకొండ, సిసి కుంట, కౌకుంట్ల, మిడ్జిల్, మండలాల్లోని గ్రామ పంచాయతీ లకు, వార్డ్ సభ్యులకు ఈనెల 14 ఉదయం 7.00 నుండి 1.00 వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు పి.ఓ.లు పోలింగ్ ముందు రోజు సమయానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను చేరుకొని ఎన్నికల సామగ్రినీ స్వీకరించాలన్నారు. ఎన్నికలసామగ్రిని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులు సరిగ్గాపని చేస్తున్నాయా చూసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

శిక్షణకు హాజరైన అధికారులు, సిబ్బంది

బ్యాలెట్ పేపర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానివేనా, అవి సరిగ్గాఉన్నాయా, సరిచూసుకోవాలన్నారు.పి.ఓలు ఎన్నికల ముందు రోజే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని ఎన్నికల నియమావళికి అనుగుణంగా పోలింగ్ బూత్ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. పి.ఓలు ఎన్నికలను, ప్రశాంతంగా, పారదర్శకంగా, బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో వారికి ఏమైనా అనుమానాలు, సమస్యలు వస్తే, పీ .ఓ.రూల్‌బుక్‌ని అనుసరించాలని,లేదావెంటనే వారిపై అధికారులను, సంప్రదించాలని, సూచించారు. ఎన్నికలు పూర్తయిన వెంటనే బ్యాలెట్ బాక్స్ సీలింగ్, పి.ఓ. డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్, అటువంటి తప్పుల్లేకుండా నిర్వహించాలని సూచించారు. మధ్యానం 2.00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, సాయంత్రంలోపు, ఎన్నికల ఫలితాలను ప్రకటించి, అదేరోజు ఉపసర్పంచులఎన్నిక కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి,శిక్షణ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్,మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, నాగరాజు, దుంకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత

- పర్యవేక్షించిన ఎస్పీ జానకీ
- పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తం
- సిబ్బందికి ఎస్పీ సూచనలు, సలహాలు

మహబూబ్‌నగర్ క్రైం,డిసెంబర్11,ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి. జానకి 11 డిసెంబర్ 2025న ప్రత్యక్షంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ధర్మాపూర్, రాజాపూర్ మండలంలోని రాజాపూర్, తిరుమలాపూర్, నవాబ్‌పేట మండలంలోని లింగంపల్లి, గురుకుంట, నవాబ్‌పేట,కారుకొండ, మహమ్మదాబాద్ మండలంలోని మహమ్మదాబాద్, కొండారెడ్డిపల్లి, గండీడ్ మండలంలోని గండీడ్, వెన్నచేడ్ గ్రామాలలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో భద్రతా పరిస్థితులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. తనిఖీల సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి, సంబంధిత అధికారులకు ఎస్పీ శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసేలా తగిన సూచనలు ఇచ్చారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా,చట్ట విరుద్ధ చర్యలు చోటుచేసుకోకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.అంతేకాక, కొన్ని ఇతర గ్రామాలలో జరుగుతున్న ఎన్నికల పరిస్థితులను జుబీనీ సెట్స్ ద్వారా పర్యవేక్షిస్తూ, అక్కడి అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి సూచనలు అందించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, ఓటర్ల రద్దీ, భద్రతా స్థితిని తెలుసుకొని వెంటనే అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.ఎలక్షన్ డ్యూటీలో ఉన్న సిబ్బంది ఏ చిన్నఘటనను

-మిగతా3లో..

పాపగల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం

పాపగల్‌లో సంబురాలు చేసుకుంటున్న గ్రామస్తులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్11,ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం పాపగల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బి.ఆర్.ఎస్ మద్దతుదారుడు సాల్వాది కురుమయ్య ఘనవిజయం సాధించారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు మధ్య పోటా పోటీగా సాగిన కౌంటింగ్‌లో కురుమయ్య 322 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచారు.ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ ప్రజలు తనపై ఉన్న నమ్మకంతో ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడూ గ్రామంలో ప్రజలకు అందుబాటు ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వార్డు సభ్యులు గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు.

వెలువడిన మొదటి విడత ఫలితాలు

వనపర్తి ప్రతినిధి, డిసెంబరు11 ప్రభాతవార్త: వనపర్తి నియోజకవర్గంలోని 5 మండలాల మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి...ఘనపూర్ మండలంలో మెత్తం 29 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి ఫలితాలు కాంగ్రెస్13, బిఆర్ఎస్14 ఇండిపెండెంట్ 1 ఘనపురంలో కౌంటింగ్ కొనసాగుతుంది...గోపాల్ పెట్ మండలం (15) కాంగ్రెస్ 5, బిఆర్ఎస్ 9, ఇండిపెండెంట్ 1, పెద్దమందడి మండలం (23) కాంగ్రెస్.. 13 బిఆర్ఎస్ 7, కాంగ్రెస్ రెబల్ 2, బిజెపి1, రేవల్లి మండలంలో(9) కాంగ్రెస్ 4, కాంగ్రెస్ రెబల్ 2, ఇండిపెండెంట్ 1, బిఆర్ఎస్.. 1, బిజెపి 1, ఏదుల మండలంలో (11) కాంగ్రెస్8 బిఆర్ఎస్ 1 బిఆర్ఎస్ రెబల్ 1, బిజెపి 1.

డబుల్ బెడ్రూం పథకం డమ్మీ పథకం

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్11, ప్రభాతవార్త: పేద ప్రజల ను మభ్య పెట్టేందుకు డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం చూపించి, ఎవరికి ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వలేదని, డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం ఓ డమ్మీ పథకం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు.మహబూబ్‌నగర్ నియోజక వర్గం, హన్వాడ మండలంలోని మునిమోక్షం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శ్రీ రామేశ్వర్ రెడ్డి గారి గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, దేశంకోసం 23 సంవత్సరాలు తన అమూల్యమైన సేవలను అందించిన మాజీ సైనికుడు రామేశ్వర్ రెడ్డి, ఇప్పుడు మునిమోక్షం గ్రామానికి రక్షణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. గ్రామఅభివృద్ధికి నిబద్ధతతో పనిచేసే వ్యక్తిగా ఆయనను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా క్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సంకల్పం వెనుక ఉన్న దృక్పథాన్ని వివరించారు. మహిళలు బస్సు టికెట్ కొనుకునే స్థితి నుంచి బస్సుల ఓనర్లుగా మారే స్థాయికి తీసుకెళ్లిన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే వడ్డీలేని రుణాలు, మహిళా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేచర్యలురాష్ట్రంలో వేగంగా అమలవుతున్నాయని అన్నారు. గత పది సంవత్సరాల పాటు ఒక్క రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో వారి ఆత్మగౌరవాన్ని పెంచామని ఆయన గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం మహబూబ్‌నగర్ నియోజ కవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు జరుగుతుందని, రాబోయే ఏప్రిల్‌లో మరో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు. ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను అందిస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ముని మోక్షం గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే యువకుడు,మాజీ సైనికుడు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతోగెలిపించాలని ఎమ్మెల్యే గారు గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అవేజ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు నవనీత, మైత్రి యాదయ్య, జె.వెంకటయ్య, శారద, అజ్మత్ అలి, కృష్ణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నారాయణపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా పరిధిలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్దూరు, కొత్తపల్లి, గుండుమల్లు, కోస్గి మండలాలలో ఎన్నికల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డా.వినీత్ పర్యవేక్షించారు దొరేపల్లి, గుండుమల్, సజ్జఖన్ పేట్, ముశ్రీఫా, బోగారం తదితర పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటిఅంతరాయం లేకుండా శాంతియుత వాతావరణంసర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హైఅలర్ట్‌లో కొనసాగాలని, శాంతి-భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. నాల్గు మండలాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు : వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

జిల్లా ఎస్పీ సునీత రెడ్డి (ఫైల్)

వనపర్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త: ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తిస్థాయి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమల్లోనే కొనసాగుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల తొలి దశలో ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఎంసిసి అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించం. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని ఆమె అన్నారు.

ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థులు

వీపనగండ్ల డిసెంబర్11, ప్రభాతవార్త: వీపనగండ్ల మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులు ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు గ్రామాలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అని కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారంలో నువ్వా నేనా అనే విధంగా రెండు పార్టీలు ప్రచారాలు చేస్తున్నాయి అయితే ఇప్పటికే గ్రామాలలో ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ పార్టీ వివరిస్తూ ఇండ్లు మహిళలకు ఉచిత బస్సు లు ఇంకా రకరకాల పథకాలను ఓటర్ల దృష్టికి తీసుకుపోతున్నారు రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థలకు ఇచ్చే ప్రాధాన్యతను ఓటర్లకు తెలియజేస్తున్నారు. గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే ఆ గ్రామం అభివృద్ధి చెంద దు అని ప్రచారాలలో ఓటర్లకు చెబుతూ తమలైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ సంబంధించిన అభ్యర్థులు ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతూ గ్రామాలలో ప్రచారం కొనసా గిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవైతే ఉండవో వాటిని అమలు చేయడంలో విఫలమైందని వాటిని దృష్టిలో పెట్టుకొని మళ్ళీ స్థానిక సంస్థల్లో వారికి అధికారం కట్ట పెట్టొద్దు అని ప్రచారం కొనసాగిస్తున్నారు. గోపాల్దిన్నె గ్రామంలో సిపిఎంఅభ్యర్థి బాల్‌రెడ్డి తమరైన శైలిలో కాంగ్రెస్ బీఆర్ ఎస్ పార్టీలో ఎండగడుతూ వారు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో విఫల మయ్యారని అలాంటి వాళ్లకి ఓట్లు వేస్తే అధికారం కట్టబెడితే గ్రామాలు కుంటుపడతాయని స్వచ్ఛం దంగా ఎలాంటి ఆదాయాలుఆలోచన చేయనటువంటి వ్యక్తిగా తమను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం లో కోరుతున్నారు. ఈ రకంగా గ్రామాలలో ప్రచార హోరు ముమ్మరంగా కొనసాగుతుంది.

ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

శ్రీరంగాపూర్, డిసెంబరు 11 ప్రభాతవార్త : మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రచారం కోసం ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు తెలియజేయడం జరిగింది. తహసిల్దార్ రాజు మాట్లాడుతూ ప్రచార వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు, ప్రచార వాహనాలను నడిపే డ్రైవరు తనకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సు, వాహనదారుని సెల్‌ఫోన్ నెంబరు తదితర పత్రాలను శ్రీరంగాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ప్రచార వాహనాలు ఉదయం 6 గం.ల నుంచి, సాయంత్రం 6 గం.ల వరకు మాత్రమే తిరగాలని తెలిపారు.

ఆత్మకూర్ ఉమ్మడి మండలానికి పూర్వవైభవం

ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆత్మకూర్ డిసెంబర్ 11, ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గం లోని ఉమ్మడి ఆత్మకూరు మండ లంలో అభివృద్ధి నిరాకాటంగా కొనసాగాలంటే అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించా లని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలో రెండవ విడుదల జరగనున్న ఎన్నికల ప్రచారానికి సంబంధించి గురువారం రోజు మండలంలోని మూలమల్ల మరియు పిన్నంచర్ల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో భాగంగా ఆత్మకూరు మండలాన్ని మూడు ముక్కలుగా చేసి తీరని అన్యాయం చేశారని ఆత్మకూర్ ఉమ్మడి మండలానికి పూర్వవైభవం తీసుకురావాలంటే స్థానిక సంస్థలు ఎన్ని కల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఆత్మకూర్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసుకునేందుకు మార్గం సుఖమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దాదాపు నూట 20 కోట్లతో కృష్ణా నదిపై నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవం చేసిన విషయాన్ని ప్రజలుగుర్తించి ముఖ్యమంత్రి ప్రారంభించిన పనులను నిరాకాటంగా కొనసాగించాలంటే అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని వారి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులకు జనంనిరాజనాల పడుతున్నారని వారు ఆశాభావంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు దామోదర్, రఫిక్, మనివర్ధన్ రెడ్డి, వెంకటన్న, శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

స్వామివారికి అభిషేకం చేస్తున్న దృశ్యం

మాగనూర్, డిసెంబరు11 ప్రభాతవార్త: మండలంలోని ఓబులపూర్ గ్రామంలో ఓంకార్‌గౌడ్ గురుస్వామి, పవన్ కళ్యాణ్ కన్యస్వామి నివాసంలో పడిపూజా కార్యక్రమం గురుస్వాములు అశోక్‌గౌడ్ గురుస్వామి, తాళంపల్లి అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి పడిపూజా, పంచామృతాభిషేకం, అష్టోత్తరం, మహా మంగళ హారతి చేపట్టారు. శబరి గిరీశుడికి నైవేద్యం సమర్పించారు. మాలాధారులకు, భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ సంధర్భంగా నీలాగౌడ్ గురుస్వామి, విజయ్ గురుస్వాములు ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్పస్వామి భజన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పవన్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రంజిత్ గురుస్వాముల తో పాటు అయ్యప్ప స్వామి మాలాధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

బిజినేపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు పట్టం కట్టి గ్రామాలను అభివృద్ధి పరుచుకుందామని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. కారుకొండ, కారుకొండ తండా, పాలెం, ఖానాపూర్‌గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యేకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్న అది కేవ లం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు సభ్యులను మంచి మెజారిటీతో గెలిపించుకొని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

● మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత డిసెంబర్ 11, ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధి గ్రామాలలో కనబడుతుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా ఆయన గ్రామంలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే మహిళలకు 2,500, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం, పెన్షన్లు పెంచుతామని వాగ్దానాలు చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మరాడి నరేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, ఆత్మకూరు మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు, సింగంపేట టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాఘవేంద్ర, మన్యం సలోమి, షంషీర్, వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి సాధ్యం

పిన్నంచర్లలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ఆత్మకూర్ డిసెంబర్ 11,ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్నప్పటికీ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే సాధ్యమవుతుందని ఆత్మకూరు మున్సిపల్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బిజెపి సీనియర్ నాయకులు వల్లభాస్ అనిల్ కుమార్ గౌడ్ మరియు ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ యాదవ్ తదితరులు అన్నారు. మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించాలంటూ గురువారం రోజు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి కొనసాగుతున్న విషయాన్ని ఏమాత్రం ప్రచారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సొమ్మొకడిది సోకొకడిది మాదిరిగా వ్యవహరిస్తుందని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గత శాసనసభఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ఆరుగ్యారెంటీల పేరుతో ప్రజల ను మోసానికి గురి చేస్తూ మరో మారు ప్రజలను నయవంచనకు గురి చేసేందుకుకాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని వారుఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ఎండగట్టాలని కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కొనసాగుతున్న విషయాన్ని గుర్తించి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్‌గౌడ్ ఆత్మకూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు సురేందర్ బిజెపి నాయకులు బాలకృష్ణ బోరెల్లి రాము తమ్మలి విజయ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

జాతీయ పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం

మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు

మక్తల్ టౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త: శ్రీ సత్యసాయి మందిరంలో మక్తల్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, బి. గోపాలం ,బి. భాస్కర్, 20 మంది సభ్యులు సమావేశమై గురువారం సమావేశమయ్యారు. ప్రతి నెల రెండవ శనివారం జరగాల్సిన సమావేశము ఈ నెల13నకు బదులుగా, డిసెంబర్17న జాతీయ పెన్షనర్స్ దినోత్సవము రోజున (బుధవారము) ఉదయము 10 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం (వాసవి దేవాలయం) నందు జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించారు. కృష్ణ ,మాగనూర్, మక్త ల్, నర్వ మండలాలలో రిటైర్మెంట్ అయిన450 మంది విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులందరూ కార్యక్రమానికి రావాలని,అందరికీ ఘనసన్మానము, అలాగే మధ్యాహ్న భోజన వసతి కూడా కలదని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ తెలిపారు. భోజన వసతి పెన్షనర్స్ సంఘం కోశాధికారి అన్నదాత సిద్ధి లింగయ్య ఏర్పాటు చేస్తున్నారని, రాష్ట్ర నిర్వహణకార్యదర్శి సభ్యులకు సన్మానానికి అవసరమైన శాలువాలు సమకూరుస్తారని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. అలాగే గత రెండు సంవత్సరముల నుండి రిటైర్మెంట్ అయినా ఉద్యోగులకు రావాల్సిన, వారు దాచుకున్న బెనిఫిట్స్ ఇవ్వకుండా విశ్రాంత ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే ఏడు వేల మందికి రావాల్సిన 20వేల కోట్లు వెంటనే చెల్లించాలని ,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను నగదు రూపంలో చెల్లించాలని, కొత్త పిఆర్సిని వెంటనే అమలు పరచాలని ,విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని,విశ్రాంత ఉద్యోగులను హింసించడం మానుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి సిద్ధిలింగయ్య, రాష్ట్రనిర్వాహకసూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు కిష్టయ్యగౌడ్, అరుణ, 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న స్వాములు

దామరగిద్ద, డిసెంబరు11 ప్రభాతవార్త: దామరగిద్ద మండల పరిధిలోని చాకల్ వానిపల్లి గ్రామంలో 9వ అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం నుండి అప్పి గురుస్వామి, కాకర్ల భీమయ్య గురుస్వామి, బాబు గురుస్వాములు మరియు గ్రామ ప్రజల సహకారంతో, గ్రామ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మొదట గురు స్వాములు గణపతి,సుబ్రహ్మణ్య మాలికపురోత్తమ్మ, పదు నెట్టాంబడి అయ్యప్ప స్వామి వారికి పవిత్ర జలాలతో, పంచామృతాలతో అభిషేకాది ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని అన్నదాత ఏనుముల పెద్ద వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు అలాగే గ్రామస్తులు పెద్ద మొత్తంలో వస్తువు, ధనము, ధాన్యం రూపాన పెద్ద ఎత్తున స్వామివారికి విరాళాలు అందించారు. అనంతరం పడి వెలిగించి మంగళహారతులు ఇచ్చి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి,బాబు గురుస్వామి, వెంకటేష్ గురు స్వామి సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

చిన్న చింతకుంట, డిసెంబరు 11 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం మండలంలోని నెల్లికొండి, పెద్ద వడ్డేమాన్ ,చిన్నవడ్డెమాన్, ఎదులాపూర్,చిన్నచింతకుంట, మద్దూరు, ఉంద్యాల గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం దోచుకోవడం,దాచుకోవడమే తప్ప గ్రామాలను అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం హయాంలో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు ,రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రేషన్ దుకాణంలో సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్తు, అందిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. నెల్లికొండిలో సుకన్య, పెద్ద వడ్డేమాన్ లో ఈశ్వర్ సింగ్ ,చిన్న వడ్డేమాన్‌లో వట్టెం స్వప్న శివకుమార్, ఎదులాపూర్‌లో ఆంజనేయులు గౌడ్, చిన్నచింతకుంటలో పుష్పలత, మద్దూరులో దామోదర్, ఉంద్యాలలో బండారు ఆశీర్వాదంతో పాటు ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ అభ్యర్థులను తమ ఓటుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచార ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయలేకపోయింది

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్,డిసెంబర్ 11,ప్రభాతవార్త : మూడో విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 17న జరిగే సర్పంచులు,వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది.ఆయా పార్టీలు తాము బలపరిచిన సర్పంచులు,వార్డు సభ్యులను గెలిపించుకునేందుకు నానా తంటాలు పడుతున్నాయి.ఎన్నికలకు ఇంకా ఐదు రోజులే మిగిలి ఉండడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.గురువారం భూత్పూర్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను 5 సర్పంచులు 44మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగా మిగిలిన 14 జీపీలకు సర్పంచు పదువులకు కాగా 67మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.ఇదేవిధంగా 130వార్డు సభ్యుల పదవులకుగాను 398 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.గురువారం భూత్పూర్ మండలంలోని పోతులమడుగులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి మనెమోని సత్యనారాయణ తనదైన శైలిలో ప్రచారం సాగిస్తున్నారు.తాటిపర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఫసియోద్దిన్ సతీ మణి సర్పంచు రేసులో ఉండి ప్రచారం జోరుగా నిర్వుహిస్తున్నారు.అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు కొత్తమొల్గర లో వెంకటేష్,కప్పెటలో మాసగౌడ్‌ల ప్రచారం జోరుగాఉంది. కప్పెటలో బీజేపీ బలపరిచిన సీనియర్ నాయకుడు సత్యనారాయణ సర్పంచి అభ్యర్థిగా బరిలో ఉండి ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జోరుగా ప్రచారం..అన్నాసాగర్‌లో సర్పంచి అభ్యర్థి ఆల శ్రీకాంత్‌రెడ్డి తరఫున మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం ప్రచారంలో పాల్గొన్నారు.సర్పంచి అభ్యర్థి ఆల శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తనను గెలిపిస్తే అన్నాసాగర్ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గత ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయిందని అన్నారు.చాలా మంది ప్రజలు బీఆర్ఎస్ పట్ల అభిమానం,ఆదరణ ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల సత్య నారాయణ,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, టి మురళిధర్‌గౌడ్ పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లాలో తొలి విడత 84.58 శాతం పోలింగ్

మొత్తం ఓట్లు : 66,689, పోలైన ఓట్లు: 56,403

నారాయణపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తొలి విడత ఎన్నికల పోలింగ్ 84.58శాతం నమోదు అయింది. గుండుమల్, కోస్గి, కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండలాల్లో మొత్తం 66,689 మంది ఓటర్లు ఉండగా, 56,403 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 34,146 మందిమహిళా ఓటర్లలో 27,837 మంది, 32,540 మంది పురుష ఓటర్లలో 28,566 మంది ఓటు వేశారు.ఓటింగ్ శాతంలో కోస్గిమండలం అత్యధికంగా 86.7 శాతం, గుండుమల్ మండలం అత్యల్పంగా 83.06 శాతం నమోదైంది.

మండలాల వారీగా పోలింగ్ వివరాలు: గుండుమల్ మండలం.. మొత్తం ఓటర్లు 15,534ఓటు వేసిన వారు 12,903, పోలింగ్ శాతం: 83.06, కోస్గి మండలం: మొత్తం ఓటర్లు 16,805ఓటు వేసినవారు 14,570,పోలింగ్‌శాతం: 86.7,కొత్తపల్లి మండలం: మొత్తం ఓటర్లు 12,753 ఓటు వేసిన వారు 10,466,పోలింగ్ శాతం:83.17 మద్దూరుమండలం: మొత్తం ఓటర్లు 21,597 ఓటు వేసిన వారు 16,552, మొత్తం నాలుగు మండలాలు కలిపి తొలి విడతలో 84.58 శాతం పోలింగ్ నమోదైంది.

పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు

మద్దూరు, డిసెంబరు11 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో రెండో విడతలోఎన్నికలు జరిగే నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివారం, ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే మక్తల్, మాగనురు, కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల17వ తేదీన, ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

దామరగిద్ద, డిసెంబరు11 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామానికి చెందినా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, కార్యకర్తలు గురువారం నారాయణపేట బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. విఠలాపూర్ సర్పంచ్ అభ్యర్థి ఇ. నర్సప్పకు తాము మద్దతు ఇస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. భారీ మెజార్టీ తో గెలిపించుకొని వస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల అధ్యక్షులు సుభాష్, మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప, మాజ

సంబురాల్లో పాల్గొన్న యువనేత అభిమన్యురెడ్డి

రాజాపూర్‌లో బీఆర్ఎస్ దూకుడు

- చక్రం తిప్పిన యువనేత చించోడు అభిమన్యుడు
- నాలుగు స్థానాలకే కాంగ్రెస్ పరిమితం
- 17 స్థానాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులదే గెలుపు

జడ్చర్ల, రాజాపూర్, డిసెంబర్ 11 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజక వర్గంలో ఆయన పేరు తెలవని నాయకులు ప్రజలు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. మరీ ముఖ్యంగా రాజాపూర్ మండలంలో అధికారంలో ఉన్న లేకున్నా.. ఆయన మార్క్ ఉంటుంది. తనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఏనాడు వమ్ము చేయలేదు. అందుకే ఎన్నికలు ఏవైనా ఆయన చెబితే చాలు ఓటేస్తాం అనే నమ్మకం ప్రజల్లో నాటుకు పోయింది. అతను ఎవరో కాదు బిఆర్ఎస్ యువ నేత, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అడుగులో అడుగు వేస్తూ పేదల పెన్నిధిగా, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తున్న నేత చించోడు అభిమన్యురెడ్డి. గురువారంజరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజాపూర్ మండలంలో తనదైన శైలిలో గట్టి పోటీ నిచ్చి తాను బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. మండలంలో సుమారు17స్థానాల్లో తాను అభ్యర్థులను ఉంచి గెలిపించుకున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత మండలంలో సత్తా చాటి మరోసారి తానేంటో నిరూపించుకున్నారు. కుచ్చరకల్, చుక్కంపేట, రాఘవాపూర్, కొర్ర తండా, దొండ్లపల్లి, బోడగుట్ట తండా, రాజాపూర్ లో ఇలా చాలా గ్రామపంచాయతీలో 300కు పైగా మెజార్టీతో అభ్యర్థులు గెలవడంలో కీలక పాత్ర పోషించారు. రాజాపూర్ మండలంలోని రెండు స్థానాల్లో ఏకగ్రీవం సైతం చేయడంతో తనదైన పాత్ర పోషిండాడు. మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి బాటలో నడుస్తూ పార్టీ కి విధేయుడుగా ఉంటూ ప్రజల గుండెల్లో తనదైన చోటు సంపాదించుకున్న యువనేత కు టిఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అభినందనలు చెబుతున్నారు. ఈ సందర్భంగా అభిమన్యురెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి దిశా నిర్దేశంలో మండలంలో అభ్యర్థులను బలపర్చి వారి గెలుపు దిశగా కృషి చేసినట్లు తెలిపారు. ఈ గెలుపులో ప్రజలకు తనమై పార్టీ పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో లేకున్నా ప్రజలు ఇచ్చినతీర్పు చూస్తుంటే తమకు మరింత బలమైన భవిష్యత్తు ఉందని అర్థమవుతుందని, రేపటి గెలుపుతమదేనని స్పష్టమవుతుందన్నారు. గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు చెబుతూ ఓడిపోయినఅభ్యర్థులకు తాము ఎల్లప్పుడూఅండగా ఉంటామని అధైర్య పడొద్దని భరోసా నిచ్చారు. ఇకరాజకీయాలు చేయొద్దని గెలిచిన ఓడినఅభ్యర్థులు తమ గ్రామాల అభివృద్ధికి పాడుపడాలని సాధ్యమైనంత ఎక్కువ నిధులు తీసుకువచ్చేలా కృషి చేస్తూ ముందుకు సాగాలని కోరారు.

పెద్దమందడి మండలం సర్పంచుల విజేత వీరే

పెద్దమందడి, డిసెంబరు 11 ప్రభాతవార్త : పెద్దమందడి మండలంలోని మొదటి విడత సర్పంచుల జాబితా వీరే పెద్దమందడి సర్పంచ్ సూర్య గంగమ్మ టైలర్ రవి, దొడగుంటపల్లి పెంటయ్య, చిన్నమందడి స్వరూప, పామిరెడ్డిపల్లి మధిర మంజుల శ్రీశైలం, జంగమయ్యపల్లి జ్యోతి నాగరాజు, అల్వాలలో రాజమహేందర్‌రెడ్డి, వీరాయపల్లిలో చిట్యాల వెంకటయ్య, ముందరి తండా మూడావత్ మన్నెమ్మ, వీకరి చెట్టు తండా ఆంగోత్ లలిత, మద్దిగట్లలో మేకల రాములు, వెల్టూరులో రమేష్ (బిట్టి బాబు), చిలుకటోన్ పల్లిలో రమేష్, బుగ్గపల్లి తండాలో గోపాల్ నాయక్, బలిజపల్లిలో గట్టు నాగేష్, మోజర్లలో తెలుగు నాగరాజులు ఉన్నారు.

గెలుపొందిన అభ్యర్థులకు అభినందనలు

- ఓడిన అభ్యర్థులు అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా సి లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 11,ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లాలో నిర్వ హించిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన వారందరికీ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సొంత మండలంలో బీఆర్ఎస్ బలపర్చినఅభ్యర్థులు సత్తా చాటారని తెలిపారు. జడ్చర్ల నియోజక వర్గంలోని నవాబుపేట, రాజాపూర్, ఊర్కొండలోని 82 పంచాయతీలకు ఎన్నికలు జరుగగా బీఆర్ఎస్ అభ్యర్థులు 42 స్థానాల్లో సర్పంచులుగా గెలుపొందడం అభినందనీయమన్నారు. తమపై ఉన్ననమ్మకానికి ఇదే నిదర్శనమన్నారు. చాలా చోట్ల అధికార పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలు సాధించినట్టు చెప్పారు. తక్కువ ఓట్లతోకొన్ని చోట్ల అభ్యర్థులు ఓటమి చెందారని..అలాంటిచోట కార్యకర్తలు నిరుత్సాహపడవద్దని సూచించారు రాజకీయాల్లో గెలుపోటములు సహజం ముందుకు పోదాం..మరింత బలంగా పనిచేసేందుకుముందు కుసాగాలన్నారు. పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడంతో పాటు కేసీఆర్ తిరిగిముఖ్యమంత్రిగాబాధ్యతలు చేపట్టేదాకా..శక్తివంచన లేకుండా కష్టపడదామని పిలుపునిచ్చారు. రానున్నరెండు విడుతల్లో శక్తివంచన లేకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం శ్రమించాలని కోరారు.

ఎన్నికల సరళి పరిశీలించిన అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11,ప్రభాతవార్తః గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు జరుగు ఐదు మండలాల్లో మహ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామం, వెనికి తండా మహ్మదాబాద్ మండల కేంద్రం గ్రామపంచాయతీలో జరుగు ఎన్నికల కేంద్రాలని పరిశీలించారు. గండీడ్ మండలం వెన్నెచెడు గ్రామం గన్నేరు మండల కేంద్రం ఎన్నికల కేంద్రం కేంద్రాలను పరిశీలించారు. కాకర్లపాడు గ్రామం నవపేట మండలం పోలింగ్ కేంద్రంలో జరుగు ఎన్నికలని పరిశీలించారు. తాసిల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించారు.

దక్షాణాది ఎంపీల సమావేశంలో డీకే అరుణ

దక్షిణాది రాష్ట్రాల ఎంపీలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పలు సూచనలు చేశారు. సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో

తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి

బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేసి పల్లెలను ఆగం చేయొద్దు: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, డిసెంబరు 11 ప్రభాతవార్త: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. గురువారం దేవరకద్ర మండలం నాగారం, పెద్ద రాజమూర్, కోయిల్ సాగర్, వెంకటాయపల్లి, జీనుగురాల, గోపన్ పల్లి, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి ఓటు వృధా చేసుకోవద్దన్నారు. డబ్బు, మద్యానికి, ఆశపడి పల్లెలను ఆగం చేసుకోవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని తెలిపారు. గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యేగా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా, అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేరని గ్రామంలో ఏ అభివృద్ధి పనులైన చేసేందుకు అవకాశంఉండదన్నారు. కావున

గోపన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశపడి, వాళ్లు చెప్పే మాయమాటలు నమ్మి వారికి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని, మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులయిన జీనుగురాల కుమ్మరి నాగమ్మ సాయిలు ఉంగరం గుర్తు, గోపన్ పల్లి వాకిటి పకీరన్న కత్తెర గుర్తు, సరిత రెడ్డి, కత్తెర గుర్తు, పెద్ద రాజమూర్ భాస్కర్ రెడ్డి కత్తెర గుర్తు, నాగారం రాజేందర్ రెడ్డి ఫుట్‌బాల్ గుర్తులపై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించి, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వివిధ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11,ప్రభాతవార్త: హన్వాడ మండలంలోని ఇబ్రహింబాద్ గ్రామంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్యకుమద్దతుగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే గౌరవ శ్రీయెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, ఇబ్రహింబాద్ గ్రామం సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్య ను మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించడం అత్యవసరం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమం చేర్చే విధంగా పథకాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత బస్ ప్రయాణం, రైతులకురుణమాఫీ, అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మహిళల శక్తి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు గత ప్రభుత్వం రద్దు చేసిన వడ్డీలేని రుణాలను, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మళ్లీ ప్రారంభించిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేసే దిశగా పథకాలు అందిస్తున్నామని అన్నారు. అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. ఇబ్రహింబాద్ గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి, కుల-మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇల్లు లేని ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు తెలిపారు. చివరగా గ్రామ ప్రజలందరూ ఏకమై అంజిలయ్య ను సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి మధుసూదన్‌రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, మైత్రి యాదయ్య, గంగిరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, పల్లెమోని యాదయ్య, మహమ్మద్ రియాజ్, చందు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సిబ్బంది ఏ చిన్న ఘటనను కూడా తక్కువగా అంచనా వేయకుండా, ఇంటెలిజెన్స్ సేకరణను పెంచాలని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం పంపిణీ, డబ్బు పంచడం, గుంపులుగా తిరగడం వంటి చట్టవిరుద్ధ చర్యలను వెంటనే అణచివేయాలని ఆదేశించారు. అనంతరం కౌంటింగ్ జరుగుతున్న మహమ్మదాబాద్ మండల గ్రామాలైన జూపల్లి, నస్చర్ల మరియు గాధిర్యాల గ్రామాల్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతి గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా జిల్లా మొత్తం పోలీసు బలగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా కొనసాగేందుకు పోలీసులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కట్టుదిట్టమైన భద్రతను కొనసాగిస్తున్నట్లు ఎస్పీ డి.జానకి పేర్కొన్నారు.

గోపాల్‌పేట సర్పంచులు వీరే...

వనపర్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త: గోపాలపేట మండలంలో మొదటి విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు పోటా పోటీగా జరిగాయి. ఈ స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు. 1. పాటిగడ్డ తండా సర్పంచ్ ఉష (బిఆర్ఎస్) 2. జింకల బీడు తాండ సర్పంచ్ హనుమంతు నాయక్ (బిఆర్ఎస్) 3. ఆముదాల కుంట తండా సర్పంచ్ కవిత (బిటిఎస్)4. చాకలి పల్లి సర్పంచ్ శేషి రెడ్డి (బిఆర్ఎస్)5. చెన్నూరు సర్పంచ్ సభావత్ సుజాత(బిఆర్ఎస్) 6.లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ బంగారయ్య (బిఆర్ఎస్)7. బుద్దారంసర్పంచ్‌శేఖర్‌గౌడ్ (బిఆర్ఎస్) 8.లక్ష్మీతండా సర్పంచ్(కాంగ్రెస్) 9. కర్ణమయ్య కుంట తండా సర్పంచ్ బాల్య నాయక్(కాంగ్రెస్) 10. జయన్న తిరుమలాపురం సర్పంచ్ కావలి జ్యోతి (కాంగ్రెస్) 11. ఏదుట్ల సర్పంచ్ పెద్దిరెడ్డి సునీత(కాంగ్రెస్) 12. మున్ననూరు సర్పంచ్ మమత (కాంగ్రెస్) 13. పోలికపాడు సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య ఇండిపెండెంట్ 14. తాడిపర్తి సర్పంచ్ పేరిలోకారెడ్డి (కాంగ్రెస్) 15. గోపాలపేట సర్పంచ్. స్వప్న భాస్కర్ లు గెలుపొందారు. ఇందులో ఎనిమిది బి ఆర్ఎస్ పార్టీ దక్కించుకోగా, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఆరుగురు గెలుపొందారు. ఇందులో ఇండిపెండెంట్ 1రెండు ఏకగ్రీవం సర్పంచ్ అభ్యర్థులు గెలిచారు. మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కర్రోళ్ల స్వప్న భాస్కర్ పోలైన ఓట్లు 3227 ఓట్లు పోలయ్యాయి కాంగ్రెస్ అభ్యర్థి సువర్ణకు 1049 ఓట్లు పోలయ్యాయి. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్రోళ్ల స్వప్న భాస్కర్‌కు 2178 మెజార్టీ వచ్చింది. ఇప్పటివరకు జరిగిన ఐదు మండలాల మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందారు.

ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న మహిళలు

గోపాలపేట మండలం జయన్న తిరుమలపురంలో ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్రోళ్ల స్వప్న భాస్కర్ 2178 భారీ మెజార్టీ సాధించారు

ర్యాలీలపై నిషేధం

- అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఫలితాల నేపథ్యంలో, విజయాలు సాధించిన అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎలాంటి ర్యాలీలు, బైక్ ర్యాలీలు, బాణసంచలు, డీజేలు, పెద్ద ఎత్తున గుమి గూడడం వంటి కార్యక్రమాలు ఏవీ నిర్వహించకూడదని మహ జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశించారు. ఎన్నికల నియ మావళి ప్రకారం ఈ రకమైన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించ్ బడ్డాయని స్పష్టం చేశారు. ప్రజల్లో ఉద్రిక్తతలు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి అభ్యర్థి, అనుచరులు నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎవరు ఈ నిబంధనలు ఉల్లంఘించినా, వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతా యని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు పోలీసుల పర్యవేక్షణను మరింత బలపరచినట్లు తెలిపారు. జిల్లాలోశాంతి-భద్రతల కోసమేఈ చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

ఎల్ఓసిని అందజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

నర్వ, డిసెంబరు 11 ప్రభాతవార్త : నర్వ మండలంలోని లాంకాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్, మాజీ సర్పంచ్ ఉమారాయిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. లంకాల మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి చంద్రకళ తో పాటు మరో 30 మంది బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన బర్లలక్ష్మి భర్త కుర్మన్నకి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున మంజూరైన రూ. 4లక్షల ఎల్ఓసిని మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్వమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లవేళల ప్రజాసేవలో ముందుంటా..

దేవరకద్ర, డిసెంబరు 11 ప్రభాతవార్త : నిరంతరం ప్రజా సేవ కోసమై, ఎల్లవేళలా ప్రజల కోసం నేనుంటానని, గ్రామస్తుల సహకారంతో ఊరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, పుట్టపల్లి ప్రజలు ఆలోచించి తమ ఓటు వేయాలని సర్పంచ్ అభ్యర్థి వెంకట్ రాములు యాదవ్ అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను మీ అందరి సలహా సహకారాలతో, పరిష్కరించి, అభివృద్ధి దిశలో నడిపించుకుని ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం : కావలి శేఖర్ యాదవ్

దేవరకద్ర, డిసెంబరు 11 ప్రభాతవార్త: తొలిసారిగా ప్రజాసేవకు అంకితం అవుదామని ఉద్దేశంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి కావాలి శేఖర్ యాదవ్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సోదరుడు కెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కావలి పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన సొంత నిధులతో కౌకుంట్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. అదేవిధంగా గ్రామస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రయత్నిస్తానన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తానన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని కెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కావలి పవన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, రఘు, శివ, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం

దామరగిద్ద, డిసెంబరు 11 ప్రభాతవార్త : దామరగిద్ద మండలంలో స్థానిక పోరు వేళ ఊరూరా కోలాహలం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల తరహాలో పల్లెల్లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా కష్టపడుతున్నారు. గెలవాలనే లక్ష్యంతో ఖర్చుకు వెనకడుగు వేయడం లేదు. ప్రత్యర్థి వ్యూహాలకు ధీటుగా ప్రతి వ్యూహాలు అమలు చేస్తున్నారు.

మక్తల్ టౌన్, డిసెంబరు11 ప్రభాతవార్త: మక్తల్ మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్య ర్థి పెద్ద నరసింహులుకు మద్దతుగా గురువారం ఉదయం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడులు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఉంగరం గుర్తుపై ఓటు వేసి వేయించే ప్రజలు గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థి సౌమ్యుడు, నిజాయితీపరుడు అని అలాంటి వారిని ఎన్నుకోవడం వలన గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామస్తులంతా ఆయనకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పెద్ద నరసింహులు, మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి, మాజీ సర్పంచి కిష్టప్ప, రాము, వెంకటేశ్వరరెడ్డి, హనుమంతు, నారాయణ, హనుమంతు, బాలప్ప, శ్రీనివాసులు, శివలింగప్ప పాల్గొన్నారు.

స్వామివారికి అరకిలో వెండి వస్తువుల బహూకరణ

స్వామివారికి అరకిలో వెండి వస్తువులను అందజేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జునస్వామికి అరకిలో వెండి వస్తువులను గురువారం అందజేశారు. అమీన్‌పూర్‌కు చెందిన తుమ్మల చంద్రశేఖర్‌రెడ్డి అనే భక్తుడు అరకిలో వెండివస్తువులను ఆలయ అధికారులకు అందజేశారు. స్వామివారి ఆలయానికి వెండివస్తువులను అందించిన చంద్రశేఖర్‌రెడ్డిని ఆలయ ఈవో వెంకటేష్ అభినందించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. దేవాలయ అభివృద్ధికి భక్తులు అందించే ఇలాంటి సేవాకార్యక్రమాలు ఎంతో ప్రేరణగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకులు చిన్న మల్లికార్జున్, అర్చకులు మనోహర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణనిధి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

-డిసిసిబి బ్యాంక్ మేనేజన్ ధనుంజయ

న్యాలకల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
డిసిసిబి బ్యాంక్ అమలు చేస్తున్న స్వర్ణనిధి డిపాజిట్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ధనుంజయ సూచించారు. గురువారం మండల కేంద్రమైన న్యాలకల్‌లోని డిసిసిబి బ్యాంక్‌లో స్వర్ణనిధి డిపాజిట్ సేకరణ కరపత్రాన్ని మేనేజర్ ధనుంజయ బ్యాంక్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా బ్యాంక్ మేనేజర్ ధనుంజయ మాట్లాడుతూ స్వర్ణనిధి డిపాజిట్ సేకరణ మహోత్సవాన్ని డిసెంబరు 31వతారీఖు వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. 444రోజులు డిపాజిట్ చేసుకుంటే 7.75శాతం వడ్డీని అందుకుంటారని, అదే సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీని అందచేస్తామన్నారు. న్యాలకల్ బ్యాంక్‌లో మొబైల్ బ్యాంకింగ్‌తోపాటు లాకర్స్ సదుపాయం అందుబాటులో ఉందన్నారు. బ్యాంక్ అందిస్తున్నసేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ ధనుంజయ సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు ఉన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి బయటివారిని రానివ్వొద్దు

-ఎన్నికల అధికారులకు ఆర్‌డిఓ పాండు సూచన

ఎన్నికల పోలింగ్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్‌డిఓ పాండు

చౌటకూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:
పంచాయతీ ఎన్నికలు పూర్తయి ఓట్ల లెక్కింపు సమయంలో బయటి వ్యక్తులను లెక్కింపు కేంద్రంలోకి రానివద్దని ఆర్‌డిఓ పాండు సూచించారు. గురువారం మండల కేంద్రమైన చౌటకూరులోని రైతువేదికలో పోలింగ్ సిబ్బందికి ఆర్‌డిఓ పలుసూచనలు చేశారు. ఓటర్లపట్ల అధికారులు సంయమనం పాటిస్తూ ఓర్పు, నేర్పు, సహనంతో మసలుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది, గ్రామాల్లోని బంధువులు, స్నేహితులు ఇళ్లకు వెళ్లకూడదన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. రీకౌంటింగ్ కోరే అభ్యర్థులనుంచి విధిగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె. శంకర్, ఎంపిఓ సువర్ణ, ఈజిఎస్ ఎపిఓ రాములు, గోపికృష్ణ, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనం రాజమ్మ



ఓటు హక్కు వినియోగించుకుని వస్తున్న 95 ఏళ్ల రాజమ్మ

గుమ్మడిదల, డిసెంబరు 11, ప్రభాతవార్త:
గుమ్మడిదల మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నివసించే 95 ఏళ్ల రాజమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారు. శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ, వీల్‌చెయిర్ సహాయంతో పోలింగ్ కేంద్రానికి చేరుకుని తన ఓటు హక్కును వినియోగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ఆమెకున్న గౌరవం, బాధ్యత గ్రామస్థులను ఎంతో ప్రభావితం చేసింది. పోలింగ్ బూత్ వద్ద రాజమ్మ కుటుంబసభ్యులు జాగ్రత్తగా తీసుకువచ్చి సహాయం చేశారు. పెద్ద వయసులో కూడా ఓటు వేయడానికి వచ్చిన ఆమెను చూసి అక్కడ ఉన్న అధికారులు, గ్రామస్థులు ప్రశంసల వర్షం కురిపించారు. వయసు ఎంతైనా ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదే అన్న సందేశాన్ని రాజమ్మ తన చర్యతో మరొకసారి నిరూపించారు.

పంచాయతీ అభ్యర్థులకు ఎన్నికలపై అవగాహన

అవగాహన పొందుతున్న ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు

సిర్గాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికలఖర్చు, ఎన్నికల ప్రవర్తనానియమావళిపై గురువారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రైతువేదికలో మండల అభివృద్ధి అధికారిణి శారదాదేవి, అసిస్టెంట్ ఎక్సైండిచర్ అబ్జర్వర్ అరుణ్ కుల్‌కర్ణిలు అవగాహన కల్పించారు. 2011 జనాభా ప్రకారం, 5వేల కంటే తక్కువ జనాభాగల పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థులు రూ.1లక్ష50వేలు, వార్డుసభ్యులు రూ.30వేల లోపు ఎన్నికలను పురస్కరించుకుని ఖర్చులు చేసుకోవచ్చన్నారు. పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే అభ్యర్థులు తమ వ్యయనిర్వహణ ఖాతావివరాలను అధికారులకు అందచేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, ఎంపిఓ బ్రహ్మంచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు అడిగి తెలుసున్న కార్పొరేటర్

రామచంద్రాపురం, డిసెంబరు 11, ప్రభాతవార్త:
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం 4వ బ్లాక్‌లో నెలకొన్న సమస్యలను గురువారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి జల మండలి మేనేజర్ లోకేష్, నాయక్, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సుంకు స్వామి, రాజేష్, దశరథ్, రాజు, శోభ, పవన్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికే క్రీడలు

-నర్సాపూర్ ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి

విష్ణు కప్ 2025 క్రీడల కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న నర్సాపూర్ ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
క్రీడలు ఆరోగ్యాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ సమీపంలోని వైపర్ కళాశాలలో విష్ణు కప్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ క్రీడలు 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు వారంరోజుల పాటు జరుగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరానికి ఎంతో మేలు కలగజేస్తాయన్నారు. ఈ మేరకు యువత వీడియో గేమ్స్‌కు బానిసలుగా మారకుండా వివిధ రకాల క్రీడాల్లో పాల్గొని ఆరోగ్యం పొందాలని సూచించారు. అనంతరం వైపర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఆటలను ఎంతో బాగా ఎంజాయ్ చేసుకుంటూ ఆడి క్రీడా స్ఫూర్తితో మెలగాలని అన్నారు. ఓటమికి నిరాశ చెంద కుండా తిరిగి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులకు క్రికెట్ బ్యాట్మెంటన్ త్రోబాల్, కబడ్డీ వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని పలు ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, విష్ణు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, అడ్మిన్ డిపార్టెంట్ మేనేజర్ బాపిరాజు, సురేష్ వర్మ కొండల్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సూర్యం రజిత అధ్యాపక బృందం సాయికృప, విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్-2023 సెక్షన్ అమలు

-సిపి విజయ్‌కుమార్

సిద్దిపేట రూరల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష-2026కు గాను 9 పరీక్షాకేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్-2023 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని సిపి ఎస్ఎం.విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. దుబ్బాక వివేకానంద విద్యాలయం, ఎస్‌టి మేరీ విద్యానికేతన్-ప్రజ్ఞాపూర్, ఎస్‌టి జోసెఫ్ గర్ల్స్ హైస్కూల్ వాసవినగర్, ప్రభుత్వ హైస్కూల్ సిద్దిపేట, మెదక్ రోడ్డు ప్రభుత్వహైస్కూల్, కరీంనగర్‌రోడ్డు ప్రభుత్వ న్యూహైస్కూల్, హుస్నాబాద్ బాలురపాఠశాల, తెలంగాణ మోడల్‌హైస్కూల్ చేర్యాల పరీక్షాకేంద్రాల వద్ద ఈనెల 13 నుంచి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ 2023 విధించినట్లు తెలిపారు. పరీక్ష సెంటర్ నుంచి 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు.

ఉపసర్పంచ్‌లకు ధృవీకరణ పత్రాలు

సిర్గాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయితీలకు ఉప సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని చందర్ నాయక్ తాండకు తావురా, కిషన్ నాయక్ తండాకు రాథోడ్ విఠల్, గైరాన్ తండా (ఎస్)లో లంబాడి దూరిబాయిలను ఉప సర్పంచ్‌లుగా ఎన్నుకుని నియామక పత్రాలను ఎంపిడిఓ గురువారం అందచేశారు.

వంగదళ్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

సిర్గాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వంగదళ్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పాండు, వార్డు అభ్యర్థులు అనిల్, రవి, గౌతమ్, నర్సింగ్, నాగప్పలకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి పంచాయితీ ప్రచారం చేశారు. బిజెపి మద్దతు పలికిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శంకర్‌రావు పాటిల్ పాల్గొన్నారు.

మార్డిలో ఘనంగా దత్తాత్రేయ జయంతి

కల్హేర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మార్డిలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గుజ్జపు మచ్చేందర్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ గురుదత్తాత్రేయ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడులకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో తాజీ మాజీ ఎంపిపి అధ్యక్షులు గుజ్జపు సుశీల అంజయ్య, కృష్ణాపూర్ తాజీ మాజీ ఎంపిటిసి సభ్యులు అంజయ్య సాగర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి, బిఆర్ఎస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి గుజ్జపు జ్ఞానేశ్వర్, మాజీ సొసైటీ చైర్మన్ గుజ్జపు జలంధర్, వెంకన్న, గుజ్జపు బాలరాజ్, గుజ్జపు సాయిలు, గుజ్జపు శ్రీనివాస్, నర్సింలు, రాజు పంతులు, నారాయణ, ఎల్లయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ సహిత శీతలమాత జాతర

నర్సాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
నర్సాపూర్ మండలపరిధిలోని అచ్చంపేట గ్రామంలో ఈనెల 9నుండి 13 వరకు శ్రీముత్యాలమ్మసహిత శీతలమాత(నల్లపోచమ్మ) జాతర మహోత్సవాలను నాలుగురోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా ఈనెల 9న శ్రీ ఆంజనేయస్వామికి అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలు ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్యన జరుగునుంది. ఈ మేరకు ఈ నెల 10న శీతలమాత నల్లపోచమ్మ అమ్మవార్లకు అభిషేకం 11న అమ్మవాళ్లకు బోనాల ఊరేగింపు, 12న బండ్ల ఊరేగింపు, 13న పాచిబండ్లు తిరుగుట, రంగం ఎక్కుట పోతరాజువిన్యాసాలు తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అంతేగాక రాత్రి సమయాల్లో యక్షగానం కోలాట ప్రదర్శన. భజనలు అంటే సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

4లక్షల భరోసా చెక్కు అందజేత

నర్సాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
నర్సాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి గూడ తాండకు చెందిన ఎస్బిఐ పాలసీ ఖాతాదారు మాలోత్ ప్రవీణ్ ఈనెల 5తేదీన రోడ్డుప్రమాదంలో మరణించగా అతనికి పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ద్వారా క్లైమ్ అయిన 4లక్షల రూపాయిల చెక్కును నామిని పేరిట పాలసీదారుని తల్లి మాలోత్ బుజ్జికి బుధవారం స్థానిక ఎస్బిఐ బ్యాంకులో చీఫ్ మేనేజర్ హరినాథ్ చేతుల మీదుగా అందజేశారు.

పెద్దశంకరంపేట మండలంలో 86.86 పోలింగ్

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

పెద్దశంకరంపేట, డిసెంబరు 11, ప్రభాతవార్త:
పెద్ద శంకరంపేట మండలంలో మొదటి విడుత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం పోలింగ్ శాతం 86.86 నమోదయిందని అధికారులు తెలిపారు. మండల పరిధిలోని ఆరేపల్లిలో 91.3, బద్దారంలో 93.3, బుజ్రంపల్లిలో 89.3, బూరుగుపల్లిలో 87.8, చీలపల్లిలో 85.1, దానంపల్లిలో 87.7, జి.వెంకటాపూర్లో 92.5, గొట్టిముక్కలలో 91.8, జమునానాయక్‌తండాలో 84.7, జూకల్‌లో కమలాపూర్‌లో 90.1, కోలపల్లిలో 90.2, కె.వెంకటాపూర్లో 87.3, లక్ష్మాపూర్‌లో 87, మల్కాపూర్‌లో 90.1, మూసాపేటలో 88.5, రామోజీపల్లిలో 88.5, శంకరంపేటలో 78.9, శివాయపల్లిలో 91.1, టెంకటి 89.3, ఉత్తులూరులో 90.3, వీరోజిపల్లిలో 90.9 పోలింగ్‌శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సరళిని మెదక్ ఆర్‌డిఓ రమాదేవి పర్యవేక్షించారు. ఓటు వేయడానికి ఓటర్లు ఉదయంనుంచి బారులుతీరారు.

గుమ్మడిదల మండలంలో పోటాపోటీ విజయాలు

గుమ్మడిదల, డిసెంబరు 11, ప్రభాతవార్త:
గుమ్మడిదల మండలంలో గ్రామ పంచాయతీ ఫలితాలు: కాంగ్రెస్-బిఆర్ఎస్ మద్దతుతో అభ్యర్థుల ఔన్నత్యం గుమ్మడిదల మండలంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా వెలువడ్డాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మద్దతుతో పోటీచేసిన అభ్యర్థులు అద్భుత విజయాలు సాధించారు. ప్రజాభిమానం, అభివృద్ధిపట్ల విశ్వాసం కలిసి ఈఫలితాల్లో స్పష్టంగా కనిపించాయి. విజయాలు ఇలా ఉన్నాయి: 1.వీరారెడ్డిపల్లి సర్పంచ్‌గా బుద్ధుల దుర్గ (బీఆర్ఎస్) విజయం, 2.నాగిరెడ్డిగూడెం సర్పంచ్‌గా గడ్డం లావణ్య (బీఆర్ఎస్) విజయం, 3.మంబాపూర్ సర్పంచ్‌గా కొత్తకొండ భాస్కర్ (కాంగ్రెస్), 4.రామ్‌రెడ్డి బావి సర్పంచ్‌గా శ్యామల మహిపాల్‌రెడ్డి(కాంగ్రెస్) విజయం, 5.కొత్తపల్లి సర్పంచ్‌గా సూరారం మంజుల(బీఆర్ఎస్), 6. కానుకుంట సర్పంచ్‌గా ఇప్ప పెంటారెడ్డి(కాంగ్రెస్) గెలుపొంది ప్రజల నమ్మకాన్ని అందుకున్నారు. 7.అనంతరం గ్రామంలో కొమ్ము శ్రీనివాస్(బీఆర్ఎస్), 8.నల్లవల్లి స్వతంత్ర అభ్యర్థి కొరివి రాణి విజయం సాధించారు. ఈ ఫలితాలతో మండల రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు మరింతవేగం పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

వెల్దుర్తి, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండలంలో తెలంగాణ రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. మానేపల్లి, అందుగులపల్లి, ధర్మారం, కుకునూర్, ఎం.జలాల్పూర్, ఉప్పులింగాపూర్, వెల్దుర్తి గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో అవి మాట్లాడుతూ టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి శేఖర్, అలాగే చల్ల పద్మ మహేష్‌యాదవ్‌ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఆర్ గ్యారంటీలతో ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ఎండగట్టారు. ప్రజలు మూడో విడత ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా టిఆర్ఎస్ బలపరిచిన వారికి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు కుండా ప్రజలను కలుస్తూ ప్రచార నిర్వహించి కాంగ్రెస్ మహిళాలను ప్రజలకు వివరిస్తూ గతంలో ఉన్న పాలనను నేడు నడుస్తున్న పాలనను చేసుకోవాలని ప్రజలను కోరారు.

గౌరవెల్లి ప్రాజెక్టుకు బొమ్మ వెంకన్న పేరు?

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి
కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
గౌరవెల్లి ప్రాజెక్టుకు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న పేరు పెట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తితోపాటు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని నాగారం రోడ్డులోగల బొమ్మ వెంకటేశ్వర్లు విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకి బీజం పడింది బొమ్మ వెంకన్న కృషివల్లనే అని కొనియాడారు. ఆప్రాజెక్టుకి బొమ్మ వెంకన్న పేరు పెట్టాలని స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌస్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, జిల్లా లైబ్రరీ చైర్మన్ లింగమూర్తి సింగిల్విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మ, నాయకులు ఎండి. హసన్, వడ్డేపల్లి వెంకటరమణ, మైదామిశెట్టి వీరన్న, పున్న సది, వల్లపు రాజు, పచ్చిమట్ల రాధ, భూక్య సరోజన, లక్ష్మి, నాని, రజిత, కోమటీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివైక్యంపొందిన జీవన్ముక్త సంస్థానం పీఠాధిపతి

చౌటకూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వెంకటకిష్టాపూర్ జీవన్ముక్త సంస్థానం పీఠాధిపతి ఉద్ధవభవ మహారాజ్ (87) గురువారం శివైక్యం పొందారు. గత 5 దశాబ్దాలుగా జీవన్ముక్త సంస్థానం పీఠాధిపతిగా కొనసాగుతూ వచ్చారు. నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురైన మహారాజ్‌ను ఆసుపత్రిలో చేర్చి చికిత్సలు అందించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ గుండెపోటుకు గురై తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. మహారాజ్ ఇకలేరన్న విషయం తెలుసున్న గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. మహారాజ్‌కు విజయ్ కుమార్, పవన్‌కుమార్‌లు కుమారులు ఉన్నారు.స్వగ్రామైన వెంకట కిష్టాపూర్‌లో మహారాజ్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు.

సరాఫ్‌పల్లి సర్పంచ్‌గా రామచంద్రారెడ్డి

చంద్రారెడ్డికి నియామకపత్రం అందచేస్తున్న అధికారులు

చౌటకూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని సరాఫ్‌పల్లి పంచాయితీ సర్పంచ్‌గా నందికంటి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించి ధృవీకరణ పత్రం అందచేశారు. సర్పంచ్ పదవి ఏకగ్రీవం కాగా 3 వార్డులు సైతం ఏకగ్రీవం అయినాయి. పంచాయితీ పరిధిలోని మరో 5 వార్డులకు ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్నాయి. కార్యక్రమంలో ఎంపిడిఓ కె శంకర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారరి సంగమేశ్వర్, ఎంపిపి మాజీ అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

శివంపేట పాఠశాలను సందర్శించిన డిఈఓ

ప్రాథమిక పాఠశాలను సందర్శిస్తున్న డిఈఈఓ వెంకటేశ్వర్లు

చౌటకూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని శివంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. పాఠశాల వరండాల్లో కూర్చున్న విద్యార్థుల చెంతకు వెళ్లి నోటు పుస్తకాలను పరిశీలించి పాఠాలో చదివించారు. విద్యార్థులు రాయడం, చదవం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజన వసతిని, మరుగుదొడ్లు, మూత్రశాలలను, విద్యుత్ తదితర మౌలిక సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలకు ప్రహారిగోడ లేక ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు డిఈఓ దృష్టికి తీసుకుపోయారు. డిఈఓ వెంట ఏంఎంఓ బాలయ్య, ఎంఈఓ అనురాధలు ఉన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు పలకండి

-కల్హేర్ మండలంలో మాజీ ఎమ్మెల్యే పంచాయతీ ప్రచారం



ఎన్నికల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:
పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో ఎన్నికల బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులకు ఓటర్లు మద్దతు పలికి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. పంచాయితీ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ మద్దతులో ఎన్నికల బరిలో అభ్యర్థుల విజయానికి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపర్చిన ఇందిరా నగర్‌లో ఉప్పరరి సంగన్న, (కత్తెర గుర్తు), కల్హేర్‌లో కుమ్మరి సాయిలు (ఉంగరం గుర్తు), మాసాన్‌పల్లిలో సాయి గోండ (ఉంగరం గుర్తు), దేవునిపల్లిలో జగ్గారెడ్డి గారి గోపాల్‌రెడ్డి (ఉంగరం గుర్తు)లకు ఓట్లు వేసి సర్పంచ్‌లతో పాటు వారి ప్యానల్ అభ్యర్థులను గెలిపించుకుని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయా గ్రామాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామ్‌సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మండలంలో ప్రశాంతంగా ఓటింగ్

-మూడు గ్రామపంచాయతీలకుగాను 84 శాతం ఓటింగ్

పటాన్‌చెరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని నందిగామ, భానూర్, క్యాసారం మూడు గ్రామపంచాయతీలకు సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గురువారం ప్రశాంతవాతావరణంలో ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. పలువురు వృద్ధులను వీల్ చైర్ల పైన తీసుకువెళ్లి ఓటును సద్వినియోగం చేసుకున్నారు. పటాన్ చెరు మండలంలోని మూడు గ్రామాలకు గాను 84 శాతం ఓటింగ్ నమోదయిందని జిల్లా సహాయ ఎన్నికల అధికారి, పటాన్‌చెరు ఎంపీడీవో యాదగిరి తెలిపారు. నందిగామ 87శాతం, భానూర్ 80శాతం, క్యాసారం 91 శాతం ఓటింగ్ నమోదయిందని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్‌సరళి కొనసాగింది. ఒంటిగంట తర్వాత పోలింగ్‌కేంద్రంలో ఉన్న ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్